జగనన్న పాలనతో గ్రామ స్వరాజ్యం

- మల్లేపల్లి సచివాలయ పరిధిలో రూ.3.26 కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులు
- సీసీ రోడ్లు, ఆర్‌బీకే, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ముదిగుబ్బ మండలం మల్లేపల్లి సచివాలయ పరిధిలో రూ.3.26కోట్లతో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్న పాలనలో సాకారమవుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. ముదిగుబ్బ మండలం మల్లేపల్లి సచివాలయ పరిధిలో రూ.3.26కోట్లతో చేపట్టిన ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, ఆర్‌బీకే, పైప్‌లైన్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డు, ఉపాధి హామీ నిధులు రూ.40లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.23.94లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, మనబడి నాడు –నేడు కింద 18.33 లక్షలతో పాఠశాల అభివృద్ధి, జలజీవన్ మిషన్ నిధులు రూ.10లక్షలతో పైప్‌లైన్ అభివృద్ధి, రూ.12 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించిన సీసీరోడ్డు, రూ.12 లక్షలతో తాగునీటి సరఫరా వ్యవస్థలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లుగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. ముదిగుబ్బ మండలంలో మారుమూల ప్రాంతాలైన మల్లేపల్లి పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయడం ఆనందాన్ని కల్గించిందన్నారు. టీడీపీ హయాంలో ఈ గ్రామాలను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగనన్న పారదర్శక జనరంజక పాలన అందిస్తున్నారన్నారు. జెడ్పీ వైస్‌చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీవో విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ ముదిగుబ్బ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరు నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ మస్తాన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, సేవేనాయక్, రామాంజినేయులు పాల్గొన్నారు.

కబ్జా స్థలాన్ని పరిశీలించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

తలుపుల : మండల కేంద్రంలో టీడీపీ నాయకుడు చాంద్‌బాషా(సోఫిన్ టైలర్) కబ్జా చేసిన బలిజపేట శ్మశాన స్థలాన్ని మంగళవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. స్థలం కబ్జాపై 'పచ్చనేతల బరితెగింపు' శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితం కావడంతో ఆర్డీఓ వంశీకృష్ణ మంగళవారం స్పందించారు. స్థలం విషయపై నివేదిక పంపాలని తహసీల్దార్ కే.శ్రీధర్‌ను ఆదేశించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్‌ఐ శ్రీనివాసులు, వీఆర్‌ఓ మోహన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి శ్మశాన వాటికకు వినియోగించుకొనేలా చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

విరాళం అందజేత

నల్లచెరువు: మండల కేంద్రంలో గురువారం జరగనున్న అయ్యప్ప స్వామి గ్రామోత్సవానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు పాల్యం సుధాకర్ రూ.15వేలు విరాళంగా ఉత్సవాల నిర్వాహకులకు మంగళవారం అందజేశారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇంటింటా ప్రచారం



సంక్షేమ పథకాల లబ్ధి గురించి ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: అవ్వా బాగున్నావా... వలంటీర్ మీ ఇంటికే వచ్చి పింఛన్ ఇస్తున్నాడా... జనవరి 1వ తేదీ మీ మనవడు జగనన్న మీకు రూ.3వేల పింఛన్ ఇస్తాడు..సంతోషమే కదా అవ్వా అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వృద్ధులను ఆప్యాయంగా పలుకరించారు. మండల పరిధిలోని టీఎన్‌పాళ్యం, ఇరికిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, యంగన్నగారిపల్లి, మల్లేపల్లి, పాయగట్టుపల్లి, దిగువపల్లి, రామిరెడ్డిపల్లి, ఆకుతోటపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవుతున్నారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు పేదలను దోచుకున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా జగనన్న వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. మరోసారి జగనన్నను సీఎంగా ఎన్నుకోవాలన్నారు.

రూ.680 కోట్లతో జిల్లేడు బండ ప్రాజెక్ట్

ముదిగుబ్బ మండలంలో రూ.680 కోట్లతో చేపట్టిన జిల్లేడు బండ ప్రాజెక్ట్‌ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని గ్రామాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. తాగు, సాగు జలాలు పుష్కలంగా అందుతాయన్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను టీడీపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సర్పంచ్‌లు గంగాదేవి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మస్తాన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు బయపరెడ్డి, బీఏ ఓబిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు భాస్కర్, రంజిత్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, ఎల్‌ఐసీ వెంకటరమణ, నాగభూషణం, ఉదయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, పెరుగు మధు, వెంగమని, సూర్యనారాయణ, ప్రకాష్, పాళ్యం క్రిష్ణయ్య, రఘునాథరెడ్డి, మునిస్వామి, వెంకటరమణ, సుబ్బారెడ్డి, వెంగల్‌రెడ్డి, మల్లికార్జున, పాపయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి





రిబ్బన్‌కట్ చేసి నూతన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి, నూతన సీసీ రోడ్డు

ఎన్‌పీకుంట: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసి రహదారులను నిర్మిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చీమలచెరువుపల్లి గ్రామానికి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం ఆయన రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. 108, 104 వాహనాలు కూడా వెళ్లలేని సుమారు 140కు పైగా గ్రామాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. అందులో భాగంగా చీమలచెరువుపల్లి గ్రామానికి రూ.1.42 కోట్ల ఏపీఆర్‌ఆర్‌పీ నిధులతో ఎన్.పీ.కుంట–పెడబల్లి ప్రధాన రహదారి నుంచి చీమలచెరువుపల్లి వరకు సీసీ రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబు అండ్ కో జగనన్న ప్రభుత్వంపై బురదజల్లుతోందన్నారు. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టి సంక్షేమ ప్రదాత జగనన్నకు మరో అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థించారు. కాగా డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని స్థానికులు పేర్కొనగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారిని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, ఎంపీటీసీ, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌సుబహాన్, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, క్రిష్టారెడ్డి, ఉపసర్పంచులు ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సామిరెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పీఆర్‌పీఏయు ఏఈఈ రాజేంద్రప్రసాద్, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, తిరుమలనాయుడు, వెంకటనారాయణరెడ్డి, పుల్లారెడ్డి, అస్లాం, అల్లాబక్షు, శ్రీరాములు, రంగారెడ్డి, శేఖర్‌నాయుడు, ఈశ్వర్‌నాయక్, పవన్‌కుమార్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మధు, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులవి పసలేని వ్యాఖ్యలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మైనారిటీ నాయకులు

ధర్మవరం అర్బన్: వైఎస్సార్‌సీపీలో చేరిన తనపై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మైనారిటీ నాయకుడు కొత్తపేట ఇదయ్‌తుల్లా మండిపడ్డారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ధర్మవరంలో నాగిరెడ్డి కాలం నుంచే తాను టీడీపీలో ఉన్నానన్నారు. గతంలో తాను టీడీపీలోనే లేనంటూ ఇప్పుడున్నవాళ్లు చెప్పడం సరికాదన్నారు. తాను ఏపార్టీవాడినని గతంలో గృహ ప్రవేశానికి పరిటాల శ్రీరామ్‌తో ఫోన్‌లో మాట్లాడించారని ప్రశ్నించారు. చీఫ్ ట్రిక్స్ చేయడం కేతిరెడ్డికి అవసరంలేదన్నారు. స్వంత పార్టీ వాళ్లకే కండువాలు కప్పాల్సిన దౌర్భాగ్యం వైఎస్సార్‌సీపీకి రాలేదని, అది టీడీపీవాళ్లకే చెల్లుతుందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలోకి చేరానని తెలిపారు. టీడీపీ ఉనికి కోల్పోతోందని, ఆ బాధను భరించలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మైనారిటీ నాయకులు క్రిష్టాపురం జమీర్, సుబహాన్, చాంద్‌బాషా, లోనికోట అమర్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు



అభివృద్ధి పనులపై వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం: సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని మొదటి వార్డులో మంగళవారం పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అందించిన పథకాలు వివరిస్తూ మరోసారి జగనన్నను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. 'రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ధర్మవరానికి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎందుకు కావాలంటే' అని ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాలుగున్నరేళ్ల కాలంలో ధర్మవరం నియోజకవర్గంలో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశారని, రూ.2వేల కోట్లకుపైగా నిధులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించామని ప్రజలకు వివరించారు. అభివృద్ధిని చూసి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత ప్రముఖులు కాచర్ల అంజి, వార్డు ఇన్‌చార్జ్ చెలిమి పెద్దన్న, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకునేలా చూడండి



తాడిమర్రిలో ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు

తాడిమర్రి: విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంఈఓ కృష్ణమోహన్ ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం ఆయన ఎంఈఓ–2 తో కలసి దాడితోట, కునుకుంట్ల, నార్సింపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 170 ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎనిమిదో తరగతికి చెందిన ప్రతి విద్యార్థికీ ట్యాబ్ అందించి వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసకిరణ్, సీఆర్పీ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందిలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: గంటాపురం గ్రామంలో మంగళవారం కంది పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. సర్వే నంబర్ 103–2బిలో సాగైన కంది పంటలో అర్థ గణాంకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాండురంగ పర్యవేక్షణలో ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు ప్రయోగాలు నిర్వహించారు. కంది పంటను ఎండబెట్టి ఏడు రోజుల తర్వాత తూకం వేసి పంట దిగుబడి అంచనా వేయనున్నట్లు ఏఎస్ఓ లక్ష్మీనరసింహ శర్మ తెలిపారు. వీహెచ్ఏ హసీనాబీ, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీనివాసనాయక్, డివిజనల్ డీవైఎస్ఓ గోపాల్, ఏఈఓ ఉపేంద్రరెడ్డి, వీఆర్ఏ నర్సింహులు పాల్గొన్నారు.

నవరత్నాలతో అందరికీ లబ్ధి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కనగానపల్లి: ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ కాలనీల్లో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నవరత్న పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడారు. జగన్న అమలు చేస్తున్న పథకాలతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, సర్పంచ్ అంకే రామకృష్ణ, నాగముని, పాపన్న, రమేష్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



కదిరిలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



మాట్లాడుతున్న ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

కదిరి టౌన్: సంక్షేమ పథకాల సారథి సీఎం జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. కదిరి మున్సిపాలిటీలోని వలీసాబ్ రోడ్డు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో సమూల మార్పులు తెచ్చారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగనన్న చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించి మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేవీ ప్రణీత్ రెడ్డి, నౌషాద్, పట్టణ అధ్యక్షుడు జిలాన్, కౌన్సిలర్లు లింగాల కృపాకర్‌రెడ్డి, ఆవులస్వామి, రంగారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, ఎంఎస్ ఫయాజ్, నూరుల్లా పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని 24వ వార్డులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన బోర్డును మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి ప్రదర్శించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చారన్నారు. జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, ప్రకాష్, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు మేడాపురం వెంకటేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు చాంద్‌బాషా, రాయపాటి రామకృష్ణ, కత్తె పెద్దన్న, చెలిమి పెద్దన్న, కుమారస్వామి, సుబహాన్, పెద్దిరెడ్డి, జింకా కంబగిరి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: రావులచెరువు గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనపై అవగాహన కల్పించారు. మరోమారు జగనన్నను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, ధర్మవరం రూరల్ జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నులక రామయ్య, సర్పంచ్ హైమావతి, సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

రామగిరి: కలసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిద్దామని ఎంపీపీ మీనుగ నాగమ్మ, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం వారు నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో ఈప్రాంతంలో కుటుంబ పాలన సాగుతూ అభివృద్ధి జరగలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత సీఎం జగనన్న పార్టీలకతీతంగా అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో అన్నిచెరువులకూ నీరు అందించడంతోపాటు పేరూరు డ్యాంకు హంద్రీనీవాద్వారా నీరు తీసుకొచ్చినట్లు తెలిపారు. సింగిల్‌విండో ప్రెసిడెంట్ ముత్యాలు, సర్పంచ్‌లు మీనుగ నాగరాజు, నరేంద్ర, సిద్ధన్న, రాజేష్, రామ్మూర్తి , ఓబిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, జనార్దన్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుకు దరఖాస్తులు

బత్తలపల్లి: నల్లబోయనపల్లి పంచాయతీలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీదేవి తెలిపారు. ఈ పోస్టును బీసీ జనరల్‌కు కేటాయించారని, ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

జగనన్న పుట్టిన రోజును ఘనంగా నిర్వహించండి

అమడగూరు: సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించాలని జేసీఎస్ కన్వీనర్ జయప్ప సూచించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఆయన సూచించారు. గురువారం అమడగూరు బస్టాండులో వైఎస్సార్ విగ్రహం ఎదుట సీఎం జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఓడీచెరువు: సీఎం జగనన్న పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా తెలియజేశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరవుతారన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తాడిమర్రి: వైఎస్సార్ సీపీ కార్యకర్త దాసరి రమణ కుమారుడు దాసరి దినేష్ బైక్ ప్రమాదంలో గాయపడ్డాడు. ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మధుసూదన్‌రెడ్డి వైద్య చికిత్సల కోసం రూ.10 వేలు అందించారు.

నేడు తారు రోడ్డు ప్రారంభం

నల్లచెరువు: బండ్రేపల్లి, తవళంమర్రి రోడ్డు నుంచి తెల్లగుట్లపల్లి వరకూ నూతనంగా నిర్మించిన తారు రోడ్డును ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి మంగళవారం తెలిపారు.

నేడు ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని తనకంటువారిపల్లి, ఏలుకుంట్ల, నేలకోట, నేలకోట తండా, బిల్వంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం చేపడుతున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రం శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు.

నేటి నుంచి శ్రీభాగవత సప్తాహ

తాడిమర్రి: స్థానిక శ్రీకాశిరెడ్డి నాయన ఆశ్రమంలో బుధవారం నుంచి భాగవత సప్తాహ పఠనం, శ్రవణ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ధర్మకర్తలు తెలిపారు. శివయ్యస్వామి (బానుకోట) శివస్వామి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రుణాల రికవరీ పెంచాలి

నల్లచెరువు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి మంగళవారం వైకేపీ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. శ్రీనిధి రుణాల రికవరీ శాతం పెంచాలన్నారు. ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

గాండ్లపెంట: మండల కేంద్రానికి చెందిన వేరుశనగకాయల మిషన్ యజమాని నటరాజ్‌శెట్టి భార్య దేవకి సునీత (62) అనారోగ్యంతో మంగళవారం స్వగృహంలో మృతి చెందారు. ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి వెళ్లి నివాళులర్పించారు.

రికార్డుల పరిశీలన

అమడగూరు: స్థానిక పోలీస్ స్టేషన్‌ను సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ మంగళవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. కేసుల పరిష్కారంపై ఎస్ఐ బలరామయ్యను అడిగి తెలుసుకున్నారు. రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునేలా చూడాలన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

కదిరి అర్బన్: కుటాగుళ్ల మున్సిపల్ హైస్కూల్‌లో మంగళవారం రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈఓ చెన్నక్రిష్ణ, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రాజు హాజరై బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు.

యూత్ కన్వీనర్‌గా మోహనరెడ్డి

తాడిమర్రి: వైఎస్సార్ సీపీ మండల యూత్ కన్వీనర్‌గా మోదులకుంటకు చెందిన సిద్దే మోహన్‌రెడ్డిని ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం ధర్మవరం ఎమ్మెల్యే కార్యాలయం నుంచి నియామకపత్రం అందినట్లు మోహన్‌రెడ్డి తెలిపారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

బత్తలపల్లి: ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి మంగళవారం రామాపురం, నల్లబోయనపల్లి, బత్తలపల్లి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు చేపట్టారు.

జూదరుల అరెస్ట్

తనకల్లు: తిరుమలయ్యగారిపల్లి వద్ద ఇస్పేట్ జూదం నిర్వహిస్తుండగా ఎస్ఐ రాజశేఖర్ మంగళవారం తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. 8 మందిని అరెస్ట్ చేసి రూ.13,100 నగదు స్వాధీనం చేసుకున్నారు.

క్లుప్తంగా

విద్యార్థుల మానవహారం



మానవహారం చేపట్టిన విద్యార్థులు

అమడగూరు: వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. హెచ్ఎం శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ



వి.వి.సిద్దారెడ్డి

ఓడీచెరువు : ఎంపీడీఓగా నియమితులైన వి.వి.సిద్దారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల అభివృద్దే తన మొదటి ప్రాధాన్యత అని ఆయన అన్నారు.

క్లెయిములకు పక్కాగా రికార్డులు



మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

పుట్టపర్తి అర్బన్: ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సర్వేలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, నమోదుకు అందిన క్లెయింలకు పక్కా రికార్డులను తయారు చేసి భద్రపరచాలని అధికారులను పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ ఆదేశించారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఓట్ల తొలగింపు, నూతన ఓటర్ల నమోదులో నిబంధనలు పాటించాలన్నారు. మృతి చెందిన వారి పేర్లు ఉంటే పంచనామా నిర్వహించి జాబితా నుంచి తొలగిస్తామన్నారు. మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి క్లెయింలను పది రోజులోల పూర్తి చేసి జనవరి 5న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామన్నారు. తహసీల్దార్‌లు రామాంజనేయరెడ్డి, కరుణాకర్, డీటీ నరసింహులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



ఎన్‌పీకుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్య ం

ఎన్‌పీకుంట: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నరేంద్రకుమార్ సూచించారు. ఓటు హక్కు ఆవశ్యకతపై మండల కేంద్రంలో మంగళవారం జెడ్పీ పాఠశాలనుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డీటీ రవినాయక్ పాల్గొన్నారు.

నల్లచెరువు: ఓటు హక్కు వినియోగంపై జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంఈఓ తిరుపాల్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జా



ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు

నల్లచెరువు: తలమర్ల వాండ్లపల్లి పంచాయతీ యర్రగుంటపల్లి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 958లోని 4సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కల్లిపల్లికి చెందిన కొందరు ఆక్రమించి షెడ్డు ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం చుక్కలూరిపల్లిలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చొరవ తీసుకొని రోడ్డు మంజూరు చేయించారన్నారు. సర్పంచ్ గోవిందరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ పుల్లారెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, శివారెడ్డి, హరినాథరెడ్డి, హనుమంతరెడ్డి, రామచంద్రారెడ్డి, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

టెండర్లపై అవగాహన

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో ఖాళీ స్థలాలు లీజుకిచ్చేందుకు నిర్వహించే టెండర్లపై డీఎం మైనోద్దీన్ మంగళవారం తన చాంబర్‌లో వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించారు.17 స్టాల్స్ టెండర్ వివరాలు, ధరావత్తుపై వివరాలు తెలియజేశారు. అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్ పాల్గొన్నారు.